బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

ఏసీపీ శ్రీనివాస్

ముస్లిం నాయకులతో సమావేశమైన రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, డీసీ రవికుమార్

బండ్లగూడ, జూన్ 15: బంక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ ముస్లిం సోదరులకు సూచించారు. శనివారం ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ముస్లిం పెద్దలు, జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ సోమవారం జరుగునున్న బక్రీద్ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించుకోవాలని సూచించారు. డీసీ రవికుమార్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఉత్పత్తయ్యే వ్యర్థాలను నల్ల కవర్లలో వేసి చెత్త సేకరణ ఆటో వారికి అందజేయాలని అన్నారు. ఆరుబయట వేయొద్దని సూచించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

బండ్లగూడ, జూన్ 15: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మేయర్ లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. రూ.2.12 కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కమిషనర్ శరత్ చంద్ర, కార్పొరేటర్లు పద్మావతిపాపయ్యాయాదవ్, శ్రీలతసురేశ్‌గౌడ్, పుష్పశ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల భవితకు ఆక్స్‌ఫర్డ్ గ్రామర్

- సమష్టి కృషితో ఉత్తమ ఫలితాలు..
- సులభమైన పద్ధతుల్లో విద్యా బోధన
- సృజనకు పదును పెట్టేందుకు కేంద్రంగా విద్యాసంస్థ..

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్

హిమాయత్‌నగర్, జూన్ 15: పోటీ ప్రపంచంలో ఉన్నత చదువు, కొలువు సాధించాలంటే ప్రణాళిక ఎంతో అవసరం. మంచి ఫలితాలు సాధిస్తూ ఉన్నత ప్రమాణాలు, విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతోంది. స్వామి రంగనాథన్ శాస్త్రి ఆశీర్వాదాలతో హిమాయత్‌నగర్‌లో 1981లో ఎస్ఎస్సీ సిలబస్‌తో ప్రారంభమైంది. 2010 నుంచి సీబీఎస్ఈతో నాణ్యమైన విద్యను అందిస్తున్నది. 43ఏండ్ల సుదీర్ఘ కాలంలో విద్యార్థులకు లక్ష్యాలపై మార్గనిర్దేశం చేస్తూ అంతర్ ప్రతిభా పాటవాలను వెలికితీస్తూ ఎంతో మందిని ఉన్నతస్థాయిల్లో నిలబెడుతున్నది. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను బోధిస్తూ విద్యార్థుల మేధోశక్తిని వెలికితీసి సృజనకు పదును పెట్టేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారు. ఇక్కడ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సమాజానికి సేవలందిస్తున్నారు. ఈ స్కూల్ విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం దక్కించుకుంది. ఎంఐఈఈ, మైక్రోసాఫ్ట్ బృందం ద్వారా స్కూల్ ప్రశంసలందుకున్నది. విద్యార్థులను సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చేందుకు బస్సులు, సిబ్బంది, గేట్ల వద్ద సెక్యూరిటీ గార్డులు నిరంతరం పర్యవేక్షించడంతో పాటు భద్రత కల్పిస్తారు. ప్రతి భావంతులైన విద్యార్థులను తయారు చేసి, వారికి దశ, దిశను చూపించేందుకు పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఎంతో తోడ్పాటును అందిస్తోంది.

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయురాలు

డిజిటల్ క్లాస్ రూంలో బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

నాణ్యమైన విద్యా బోధనే లక్ష్యం..

విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి విద్యామెలుకువలు నేర్పిస్తూ విద్యపై మక్కువ పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. మానసిక ఒత్తిడి లేని విద్యను అందించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నాం. విద్యారంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఆయా అంశాలపై బోధిస్తున్నాం. వారి మేధస్సుకు మరింత పదువును పెట్టి అన్ని రంగాల్లో ప్రతిభ చాటేందుకు పూర్తి స్థాయిల్లో అవగాహన కల్పిస్తున్నాం.

– మణికొండ ప్రార్థన, వైస్ చైర్మన్, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్

పాఠశాలలో సౌకర్యాలు..

విశాలమైన ఆట స్థలం, లైబ్రరీ, మైక్రోసాఫ్ట్ 365, ఎ1 శిక్షణతో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ గది, స్మార్ట్ క్లాసులు, ఆర్ట్, డ్యాన్స్, మ్యూజిక్ రూంలు, శిక్షణ పొందిన పీఈటీ, ప్రత్యేక పీఈలు ఉన్నారు. అంతర్జాతీయ చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, హరితహారం, సామాజికసేవ రంగాల్లో సైతం స్కూల్ పాల్గొంటారు. యూపీ, శ్రీశైలం ఫారెస్ట్, ఊటీ, అనంతగిరి హిల్స్ వంటి ఉద్యానవనాల సందర్శన, హెరిటేజ్ వాక్స్, స్మారక చిహ్నాలపై సినిమాలు తీయడం, సంస్కృతి పురాతన నిర్మాణాలు, కట్టడాలు వంటి వాటిపై విద్యార్థులు అధ్యయనం చేయడంతోపాటు పలు అంశాలను నేర్చుకొంటున్నారు.

శాంతి కల్యాణం చేస్తున్న వేదపండితులు

టీటీడీ బ్రహ్మోత్సవాల్లో భక్తుల సందడి

హిమాయత్‌నగర్, జూన్ 15: హిమాయత్‌నగర్‌లోని లిబర్టీ వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం (శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం) 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వందలాది మంది భక్తుల సమక్షంలో వేద పండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణలు, మంగళసూత్ర ధారణ, అగ్ని ప్రతిష్ఠాపన, సన్నాయి మేళాల మధ్య గజవాహనంపై శ్రీవారి ఊరేగింపు జరిగింది. ఉదయం 10గంటలకు శాంతిక ల్యాణం, గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. నక్షత్ర, మంగళహారతితో కల్యాణం దిగ్విజయంగా ముగిసింది. నేడు రథోత్సవం, అశ్వవాహనం వంటి కార్యక్రమాలు ఉంటాయని టీటీడీ ఉప కార్యనిర్వహణ అధికారి ఎం.రమేశ్ బాబు, దాత వైటీవీ త్రినాథ్‌బాబు తెలిపారు.

పేద విద్యార్థులకు చేయూత

మణికొండ, జూన్ 15: నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ది సిటిజన్స్ కౌన్సిల్ చేయూత ఇస్తుందని కౌన్సిల్ అధ్యక్షుడు దూళిపాళ సీతారామ్ అన్నారు. మణికొండ జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం నిరంజన్ అధ్యక్షతన ఉత్తమ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఈ ఏడాది 176 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో పాటు 18 మంది విద్యార్థులు వందశాతం మార్కులు సాధించారన్నారు. వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు విద్యార్థులకు రూ.10,116 నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్4యూ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, దిలీప్ కక్కడ్, నిర్మల్‌చంద్, శ్రీనాథ్, తబ్రేజ్ హుస్సేన్, మోహన్‌కుమార్, నారోత్తంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

హిమాయత్‌నగర్,జూన్15: నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్ ఆరోపించారు. గురుకుల విద్యాలయాల్లో నియామకాలు పొందిన అభ్యర్థులకు సత్వరమే పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్‌లో నిరసన తెలియజేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు లక్షల వెచ్చించి కోచింగ్ తీసుకొని పరీక్షలు రాశారని అన్నారు. వారిలో 8,600 మంది ఉద్యోగానికి అర్హత సాధించారని, 7,100 నియమక పత్రాలు అందించి వారికి ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు. గురుకుల బోర్డు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్యప్రసాద్, శ్రీమాన్, నగర అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణ, నాయకులు మాజీద్ అలీఖాన్, కల్యాణ్, అనిల్‌కుమార్, వంశీ, బాలు, నాగరాజు, విశాల్, పవన్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సదస్సులో విద్యార్థినికి అవార్డు

న్యాయవాదుల నుంచి అవార్డు స్వీకరిస్తున్న హర్షిత

శంషాబాద్ రూరల్, జూన్ 15: న్యాయవాదుల సదస్సులో శంషాబాద్ మండలం చిన్నగోల్కొండకు చెందిన అడ్వకేట్ వెంకటేశ్ కుతూరు హర్షితకు ఉత్తమ అవార్డును న్యా యవాదుల కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అనిల్‌కుమార్ అందజేశారు. శనివారం నగరంలో జరిగిన ఓ సమావేశంలో అవార్డు అం దజేశారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సాధించడం కోసం కృషి చేస్తానని హర్షిత తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల సొసై టీ కన్వీనర్ కృష్ణ, కార్యదర్శి పి.రవి, సభ్యులు యాదగిరిరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తోడ్పాటు అందిస్తే ఉన్నత శిఖరాలకు..

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, వీఆర్4యూ గ్రూప్ సభ్యులు

మణికొండ, జూన్ 15: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం వీఆర్4యూ గ్రూప్ ఆధ్వర్యంలో అభినందించి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, నగదు బహుమతులను అందజేశారు. గ్రూప్ అధ్యక్షుడు బి.బాపూజీ, కార్యదర్శి డీఎస్ఆర్ దాస్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కె.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు డి.కుశ్వంత్(10/10), ఎస్.భార్గవి (9.8/10), ఎం.మిర్యాని(9.8), పి.చక్రిక(9.7/10), ఎన్.శిరీష(9.3/10), వై.ప్రవీణ్‌కుమార్ (9.2/10) గ్రేడ్‌లు సాధించారు. 10/10 జీపీఏ సాధించిన డి.కుశ్వంత్‌కు రూ.50వేల నగదు బహుమతి ప్రదానం చేశారు. హెచ్ఎం నిరంజన్, కుమార్‌రావు, సాంబశివరావు, ప్రదీప్‌రావు, పీఎస్వీ కుమార్, కన్నయ్య, నాగేంద్రరావు, విజయలక్ష్మి, హల్దర్, రంగాచారి, కేఎల్ గుప్తా, నాగభూషణం, రాంబాబు, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

బక్రీద్‌కు ఏర్పాట్లు

జూబ్లీహిల్స్, జూన్ 15: రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్సీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో బక్రీద్ ప్రార్థనల ఏర్పాట్లు చేపడుతున్నామని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తెలిపారు. శనివారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అజారుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్గా ఏర్పాట్లను పరిశీలించారు. పర్యవేక్షించారు. పర్యదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ నిధులను కేటాయించిందని తెలిపారు. సోమవారం నిర్వహించనున్న బక్రీద్ ప్రార్థనలకు ఈద్గాను సిద్ధం చేయాలని సూచించారు.

- మైలార్‌దేవ్‌పల్లి: ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా బక్రీద్ ఏర్పాట్లు చేయాలని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్, ఏసీపీ పి.శ్రీనివాస్‌లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్లకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్దన్, జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నేషనల్ డీ వార్మింగ్ డే నిర్వహణపై శిక్షణ

జూబ్లీహిల్స్, జూన్ 15: నులి పురుగుల నివారణకు ఈనెల 20న అల్బెండజోల్ మాత్రలు వేయాలని ఎస్పీహెచ్ఓ డాక్టర్ రేవతి సూచించారు. శనివారం ఎన్‌డీడీ నిర్వహణపై వైద్య సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో 1–19 ఏండ్ల పిల్లలకు మోతాదు చొప్పున మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. అమీర్‌పేట్ క్లస్టర్ పరిధిలోని పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానల పరిధిలో ఈనెల 20న ఎన్‌డీడీలో భాగంగా మాత్రలు అందజేస్తారని చెప్పారు. తిరిగి 27న వేయనున్నట్లు రేవతి తెలిపారు.

నార్సింగిలో ప్రజాపాలన కేంద్రం ప్రారంభం

మణికొండ, జూన్ 15: తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందని నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల్లో ఎలాంటి తప్పులున్నా వాటిని సరి చేసుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ గోపాల విజయ్, కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ జి.శివారెడ్డి, ఎ.దుర్గేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అకాడమిలో ఐపీఎస్‌లకు శిక్షణ

శిక్షణకు వచ్చిన ఐపీఎస్‌లకు అకాడమీ గురించి వివరిస్తున్న టీఎస్‌పీఏ డిప్యూటీ డైరెక్టర్ నర్మద

బండ్లగూడ, జూన్ 15: తెలంగాణ పోలీస్ అకాడమికి శనివారం ఏడుగురు ఐపీఎస్‌లు ట్రైనింగ్‌లో భాగంగా వచ్చారు. అకాడమి జాయింట్ డైరెక్టర్ మురళీధర్, వెంకటేశ్వర్లు వారికి స్వాగతం పలికారు. అనంతరం వారికి అకాడమీపై సంక్షిప్త ప్రదర్శనను డిప్యూటీ డైరెక్టర్ నర్మద వివరించారు. అనంతరం వారికి శిక్షణ అనుభవాల గురించి ఇంటరాక్టివ్ సేషన్ నిర్వహించారు. శిక్షణ కోసం వచ్చిన ఐపీఎస్‌లు క్యాంపస్ పరిసరప్రాంతాల్లో తిరిగి వివరాలు తెలుసుకున్నారు.

ప్లాస్టిక్ కవర్లు పంపిణీ

బండ్లగూడ, జూన్ 15: బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు వ్యర్థాలను అరుబయట వేయకుండా చూడాలని కార్పొరేటర్ పద్మావతిపాపయ్య పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆమె శనివారం పీఅండ్‌టీ కాలనీలోని మసీదల వద్ద ముస్లిం సోదరులకు ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ముస్లింలు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

ఇష్టంగా చదవాలి.. నిష్ణాతులుగా ఎదగాలి

వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 15: కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వర్సిటీ పరిధిలోని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల వార్షిక దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వీసీ డా.నీరజ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే జ్ఞాన భాండాగారం కళాశాల అని అన్నారు. కృషి, పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్ మెంట్ రిటైర్డ్ జేడీ వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్ డా.విజయ, కళాశాల అసోషియేట్ డా.పి.ప్రశాంత్, డా.కళాధర్‌బాబు, నాగహర్షిత, అశ్విన్‌కుమార్, శ్రీనివాస్, నిరోష, సంతోషిణి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ ఆందోళన

- ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమంటున్న బస్తీవాసులు
- బస్తీవాసులకు మద్దతు పలికిన కార్పొరేటర్ విజయారెడ్డి

బంజారాహిల్స్ రోడ్ నం-12లోని శ్రీరాంనగర్‌లో ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ ఆందోళన చేస్తున్న బస్తీవాసులు

బంజారాహిల్స్, జూన్ 15: బంజారాహిల్స్ రోడ్ నం 12లోని శ్రీరాంనగర్‌లో ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వచ్చి ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారంటూ బస్తీవాసులు శనివారం ఆందోళనకు దిగారు. సుమారు 400 గజాల యూఎల్‌సీ స్థలం శ్రీరాంనగర్‌లో ఖాళీగా ఉంది. కాగా ఆ స్థలాన్ని వేరే వ్యక్తులు ఆక్రమించుకునేందుకు ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తుంటే బస్తీవాసులు అడ్డుకుంటున్నారు. ఈ స్థలంలో బస్తీవాసులకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్, బస్తీదవాఖాన తదితర నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రైవేటు వ్యక్తులు అక్కడకు చేరుకొని స్థలాన్ని చదును చేసే పనులు ప్రారంభించడంతో స్థానికులు అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితిలో స్థలాన్ని వదులుకునేది లేదంటూ బస్తీవాసులు ఆందోళనకు దిగారు. తమకు జీవో 92 కింద స్థలం రెగ్యులరైజ్ అయిందంటూ ప్రైవేటు వ్యక్తులు వాదించారు. ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి అక్కడకు చేరుకొని బస్తీవాసులకు మద్దతు పలికారు. ఈ స్థలాన్ని బస్తీవాసులు ఎన్నో ఏండ్లుగా రక్షిస్తున్నారని, ప్రభుత్వ స్థలంఅని బోర్డు కూడా ఉండేదని పేర్కొన్నారు. జీవో 92 కింద రెగ్యులరైజ్ అయిందంటూ చెబుతున్నారని, ఒకవేళ క్రమబద్ధీకరణ అయినా ప్రజావసరాల కోసం జీవోను రద్దు చేయించేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

బంజారాహిల్స్, జూన్ 15: ఫోర్జరీ పత్రాలతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వ్యక్తి ప్రయత్నాలను షేక్‌పేట రెవ న్యూ సిబ్బంది అడ్డుకున్నా రు.. బంజారాహిల్స్ రోడ్ నం-5లో ఉంటున్న మహ్మ ద్ మిదాత్ మిర్జా తన ఇంటి ని అనుకుని ఉన్న 344 చదరపు మీటర్ల యూఎల్‌సీ స్థలాన్ని ఆక్రమించుకోవడంతో పాటు బండరాళ్లను తొలగిస్తున్నాడు. తనకు స్థలం క్రమబద్ధీకరణ అయిందంటూ జీహెచ్ఎంసీకి బోగస్ పత్రాలు సమర్పించాడు. ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి పరిశీలన చేపట్టగా మీర్జా ఎలాంటి క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసుకోలేదని తేలింది. దీం తో ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు బోగస్ పత్రాలు సమర్పించడంతో పాటు ఆక్రమణకు పాల్పడిన మీర్జా పై చర్యలు తీసుకోవాలంటూ మూడు నెలల క్రితం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా కేసు విచారణలో ఉండగానే మరోసారి స్థలంలో పనులు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న షేక్‌పేట రెవెన్యూ సిబ్బంది ఆక్రమణలను తొలగించారు. పనులను అడ్డుకోవడంతో పాటు ప్రభుత్వ హెచ్చరికబోర్డు ఏర్పాటు చేశారు.

పాఠ్యాంశాల్లో సైబర్ సెక్యూరిటీని చేర్చాలి

ఖైరతాబాద్, జూన్ 15 : సైబర్ నేరాల నియంత్రణ, అరికట్టేందుకు ప్రభుత్వాలు సైబర్ సెక్యూరిటీ అంశాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని ఎఫ్ఎన్ సైబర్ చీఫ్ సెక్యూరిటీ ఆర్కిటెక్ట్ శంషీర్ ఖాన్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. వెబ్ బ్రౌజింగ్ చేసే క్రమంలో జాగ్రత్తలు వహించాలని, అనవసరమైన వెబ్‌సైట్లను తెరిస్తే మన డేటా చోరీకి గురయ్యే అవకాశం ఉందన్నారు. త్వరలోనే తమ సంస్థ ద్వారా వర్సిటీల్లో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పిస్తామన్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

ఏసీపీ శంకర్‌రాజు

ఖైరతాబాద్, జూన్ 15: ఔషధం వ్యాధిని నయం చేస్తే.. వైద్యులు రోగిలో మానసిక స్థైర్యం పెంచి వారికి భరోసా కల్పిస్తారని, వైద్యుల సేవలు వెలకట్టలేనివని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు జి.శంకర్‌రాజు అన్నారు. నిమ్స్‌లో వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలు, చట్టాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్‌రాజు ట్రాఫిక్ చట్టాలపై వివరించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది 65,413 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. దీంతో ఇతర వాహనదారులకు ప్రమాదమేనన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, కార్డియాలజీ వైద్యులు సాయిసతీశ్, అసోసియేట్ ప్రొఫెసర్లు శ్రీనివాసులు, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది అయాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి

రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు డాక్టర్ కామేశ్వర్‌రావు

ఖైరతాబాద్, జూన్ 15: విద్యాసంస్థల ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు డాక్టర్ కామేశ్వర్‌రావు కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ, ప్రైవేట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులుతో కలిసి మాట్లాడారు. ఎల్‌కేజీలోనే లక్షల ఫీజు తీసుకుంటూ కార్పొరేటర్ విద్యా సంస్థలు ప్రజలను దోచుకుంటున్నాయన్నారు. ఏకీకృత విద్యావిదానం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక నుంచి యూనివర్సిటీ విద్య కోసం ప్రభుత్వం రూ.50వేల కోట్ల బడ్జెట్‌ణు కేటాయించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మనబడి ద్వారా సర్కారు బడుల అభివృద్ధికి చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యకు పెట్టపీట వేయాలని, మౌలిక వసతులు కల్పించాలని, టీచర్, లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో ప్రైవేట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గంగుల నరసింహారెడ్డి, యోగేశ్, యాదవ్, వినోద్‌కుమార్, కృష్ణ, రామకృష్ణ, మహేందర్‌రావు, గోపిచంద్ర, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



కుమార్(ఫైల్)

శంషాబాద్ రూరల్, జూన్ 15: వ్యక్తి అదృశ్యమైన సంఘటన శనివారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం మండలంలోని బహదూర్‌గూడకు చెందిన కావలి కుమార్(40) డ్రైవర్. ఈనెల 14న ఉదయం భార్యతో ఆర్థిక సమస్యల వల్ల గొడవ జరిగింది. కుమార్ ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. సాయంత్రమైనా తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు శనివారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అధ్యాపకుల కొరత లేకుండా చూస్తాం